# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 29.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 335 ‖ వెల (Price) రూ.6.50

షష్ఠి

బుధవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి పగలు 1-40 వరకు. నక్షత్రం: శ్రవణం ఉదయం 8-38 వరకు, తదుపరి ధనిష్ఠ. వర్జ్యం: పగలు 12-28 నుంచి పగలు 1-59 వరకు. రాహుకాలం: పగలు 12-13 నుంచి పగలు 1-51 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-47 నుంచి పగలు 12-39 వరకు. అమృతకాలం: రాత్రి 9-36 నుంచి రాత్రి 11-07 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తెలంగాణ చిహ్నభిన్నం

## కాకతీయ తోరణం, చార్మినార్ తొలగింపు!

### రాచరికపు ఆనవాళ్ల పేరుతో వేటుకు నిర్ణయం

### ముఖ్యమంత్రి రేవంత్ మాటలతో విస్పష్టం

### తెలంగాణ చారిత్రక వైభవానికి అవమానం

తెలంగాణ వైతాళికుడు, పాలమూరు బిడ్డ సురవరం ప్రతాప రెడ్డి జయంతి ఈ రోజు (మంగళవారం- మే 28). తెలంగాణలో కవులే లేరని అలనాడు ఆంధ్రావాదులు తూలనాడితే దాన్ని సవాలుగా తీసుకొని 354 మంది తెలంగాణ కవుల జీవిత విశేషాలతో, వారి రచనలతో కూడిన 'గోల్కొండ కవుల సంచిక'ను ప్రచురించిన ధీశాలి, తెలంగాణ చైతన్య ప్రతీక ఆయన. అటు పత్రికా సంపాదకుడిగా, పరిశోధకుడిగా, పండితుడిగా, ఉద్యమకారుడిగా వనపర్తి ఎమ్మెల్యేగా తెలంగాణ జాతికి సురవరం చేసిన సేవలు మరువలేనివి. ఆంధ్రుల అహంకారానికి చెంపపెట్టుగా సురవరం నాడు తెలంగాణ వైభవాన్ని, ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలబెట్టారు.

అటువంటి సురవరం ప్రతాపరెడ్డి జయంతి రోజు ఆయన పుట్టిన జిల్లా నుంచే వచ్చిన రేవంత్‌రెడ్డి తెలంగాణ జాతి గీత స్వరకల్పనను ఆంధ్రా సంగీత దర్శకుడికి అప్పగించారనే విమర్శకు కారణమయ్యారు. తెలంగాణలో సంగీత దర్శకులే లేరా! అన్న ప్రశ్నకు జవాబు ఇచ్చుకోవాల్సిన స్థితిలో చిక్కుకున్నారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం, జయ జయహే గీతంలో మార్పుల కోసం ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నం పెనువివాదంగా మారింది.

### చార్మినార్, కాకతీయ వైభవం రాష్ట్ర గేయం నుంచీ తొలగింపు?

**'కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప / గోలుకొండ నవాబుల గొప్ప వెలుగె చార్మినార్' అనే పాదాలు పాట నుంచి డిలీట్**

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): ఒక తప్పును కప్పిపుచ్చుడానికి ప్రభుత్వం మరో తప్పు చేస్తున్నదా? అజ్ఞానాన్ని మసిపూసి మారేడు కాయచేయటానికి మరో అగాథ సదృశ్య నిర్ణయానికి తెర లేపిందా? అంటే జరుగుతున్న పరిణామాలు అవుననే › 2వ పేజీలో

• కీరవాణి ఎంపిక అందెశ్రీదే.. నాకు సంబంధంలేదు



ఆదివారం ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోకు వెళ్లి రాష్ట్ర గేయానికి స్వరకల్పనపై చర్చిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### కాకతీయ కళాతోరణం రాచరిక చిహ్నమే

- రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర చిహ్నం రూపకల్పన
- త్యాగాలు, పోరాటాలు స్ఫురించేలా చిహ్నం, గేయం › 2
- ఉత్సవాలకు సోనియాను పిలిచాం..వస్తారు: రేవంత్

## చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమమే





- అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నంలో అవమానిస్తారా!
- సంకుచితత్వంపై సమరశంఖం పూరిస్తం
- అవి రాచరికపు గుర్తులు ఏమాత్రం కావు
- వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవ చిహ్నాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ › 3

### ఆంధ్రా దర్శకుడి పెత్తనమేంది

- వాళ్లే ఇష్టమైతే అక్కడికే వెళ్లి సీఎం కండి
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజం › 3

### కీరవాణికి అప్పగించడం చారిత్రక తప్పిదం

తెలంగాణ సినీ మ్యుజీషియన్స్ అసోసియేషన్ › 3

### ఆ గీతాన్ని పాడే అర్హత దళితులకు లేదా?

అందెశ్రీ మేడిపండు.. అహంకారం రాచపుండు

కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత పసునూరి › 2

### సవరణలకు ఆనాడు అందెశ్రీ ఒప్పుకోలే!

అందుకే రాష్ట్ర గీతంగా ప్రకటించలేదు: రసమయి

ఏదీ రాచరికం?



సారనాథ్‌లో అశోక చక్రవర్తి వేసిన స్తూపంలో ఉన్న నాలుగు సింహాలను, అశోక చక్రాన్ని జాతీయ చిహ్నంగా ఎంపిక చేసిన భారత రాజ్యాంగసభ, తొలి ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత నెహ్రూ



తమిళనాడు చోళ రాజులు తయారు చేసిన సెంగల్‌ను అధికారిక చిహ్నంగా స్వీకరించి నూతన పార్లమెంట్ భవనంలో ప్రతిష్ఠించిన ప్రస్తుత భారత ప్రధాని, బీజేపీ నేత మోదీ

## నెహ్రూది కూడా 'రాచరికమేనా'

**జాతీయ పతాకాన్ని రాజ్యాంగ సభ ఆమోదించక ముందే కారుకు అశోక చక్రం కట్టి తిరిగిన తొలి ప్రధాని**

**పొరుగు రాష్ట్రాల చిహ్నాల్లోనూ సాంస్కృతిక కట్టడాలు**

**సీఎం దుందుడుకు నిర్ణయాలతో కాంగ్రెస్‌కు ఇరకాటం**

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి): కాకతీయ కళాతోరణం, చార్మినార్ రాచరికపు చిహ్నాలంటూ ఆయా గుర్తులను రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి తొలగిస్తామంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చివరకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీయే బోనులో నిలబడాల్సిన పరిస్థితిని తీసుకొస్తున్నారు. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అనుసరించిన విధానాలను సైతం తప్పుబట్టే రీతిలో రేవంత్‌రెడ్డి వ్యవహార శైలి ఉన్నదనే › 3వ పేజీలో

# కాంగ్రెస్ డైవర్షన్ డ్రామా

### బియ్యం టెండర్లు, లిక్కర్ బ్రాండ్లలో అడ్డంగా దొరికిన ప్రభుత్వం

### వ్యవసాయరంగంలో సంక్షోభం.. ఎక్కడికక్కడ నిలదీస్తున్న రైతులు

### సర్కారు ఏమార్చే ఎత్తుగడ.. ట్యాపింగ్ లీకులతో దృష్టి మళ్లించే యత్నం

**రాష్ట్రంలో** ప్రస్తుతం ఏ ఒక్క వ్యవస్థ సక్రమంగా పనిచేయడం లేదు. ఏ శాఖ చూసినా అవినీతి, కుంభకోణాల కంపు కొడుతున్నది. వ్యవసాయం కునారిల్లింది. పండించిన ధాన్యం కొనే దిక్కులేదు. రైతుకు విత్తనాలు దక్కే పరిస్థితి లేదు. లైన్లలో చెప్పులు, అడిగితే లాఠీచార్జ్‌లు.. రోజూ కండ్లకు కనిపించే దృశ్యాలివి. లేదు లేదంటూనే కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతి.. కుంభకోణం లేదంటూనే సన్న బియ్యం కొనుగోలు టెండర్ల రద్దుతో ప్రభుత్వం అడ్డంగా దొరికిపోయింది. బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి హత్యకేసు నిందితులను ఇప్పటికీ పట్టుకోలేకపోయారు. పాలన అస్తవ్యస్తమై ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు కాంగ్రెస్ తెరలేపింది. కీలక అంశాలను పక్కదారి పట్టించేందుకు అప్పుడెప్పుడో హడావుడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును మళ్లీ తెరపైకి తెచ్చింది. › 11




మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు చంచల్‌గూడ జైలులోని కృష్ణా బ్లాక్ బ్యారక్ నంబర్ 17లో ఉన్నారు. ప్రస్తుతం ఆయనను కలవడానికి ఎవరినీ అనుమతించడం లేదు. కొన్ని వారాలుగా ఆయన పోలీస్ కస్టడీలో కూడా లేరు. మరి ఒక్కసారిగా డీసీపీ చెప్పారంటూ మీడియాకు లీకులు ఎలా వచ్చాయి? ఏదైనా వీడియో ఆధారం ఉందా? ఎవరైనా విచారణ అధికారి ఆయనను కలిశారా? లేదా జైలు నుంచి ఆయన ఏమైనా లేఖ గానీ, ప్రెస్ రిలీజ్ గానీ ఇచ్చారా? **- బీఆర్ఎస్ నేత క్రిశాంక్**

## ఈడీ వాదనల్లో కేసీఆర్ పేరే రాలే

**రాఘవ తన వాంగ్మూలంలోనూ ప్రస్తావించలేదు**

**శ్రీనివాసులురెడ్డి పేరును కేసీఆర్‌కు అన్వయించారు**

**పనిగట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు**

**కవిత తరఫు న్యాయవాది మోహిత్‌రావు స్పష్టీకరణ**

**వార్తా సంస్థలు తప్పుడు ప్రచారం ఆపాలని సూచన**



కవిత తరఫు లాయర్ మోహిత్‌రావు

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): కవిత బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరును ఈడీ ప్రస్తావించిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని కవిత తరఫు న్యాయవాది మోహిత్‌రావు ఖండించారు. ఢిల్లీ మద్యం విధానంపై ఈడీ నమోదుచేసిన కేసులో బెయిల్ ఇవ్వాలంటూ ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి తన వాంగ్మూలంలో కేసీఆర్ పేరును ప్రస్తావించారని ఈడీ తరఫు న్యాయవాదులు కోర్టుకు చెప్పారంటూ కొన్ని చానళ్లు కథనాలను ప్రసారం చేశాయి. దీనిపై కవిత న్యాయవాది మోహిత్‌రావు స్పందించారు. అసలు ఈడీ న్యాయవాదుల వాదనల్లో ఎక్కడా కేసీఆర్ పేరు రాలేదని, మాగుంట రాఘవ వాంగ్మూలంలో కూడా కేసీఆర్ పేరు ప్రస్తావించలేదని స్పష్టం చేశారు. ఈడీ న్యాయవాదులు మాగుంట రాఘవ తండ్రి మాగుంట శ్రీనివాసులురెడ్డి గురించి మాత్రమే ప్రస్తావించారని › 11వ పేజీలో

## పిల్లలను విక్రయించే ముఠా అరెస్ట్

**ఇప్పటి వరకు 50 మంది పిల్లల విక్రయం**

**11 మంది పిల్లలను శిశువిహార్‌కు అప్పగింత**

**8 మంది అరెస్ట్, పరారీలో ముగ్గురు** › 12

## ఆర్టీఏపై ఏసీబీ పంజా › 12


**రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో దాడులు**

## జూపల్లికి మాటల కొరత

- మద్యం అనుమతులపై మాటమార్చిన ఎక్సైజ్ మంత్రి
- రాష్ట్రంలో మద్యం కొరత.. అందుకే కొత్తవాటికి పర్మిషన్
- నిబంధనల మేరకే అనుమతులు.. త్వరలో మరిన్ని..
- 'సోం'బీర్‌కు పర్మిషన్ ఇచ్చింది బేవరేజెస్ కార్పొరేషన్
- దరఖాస్తులు నాకు రాలేదు..ఆ మాటకే కట్టుబడి ఉన్నా
- పత్రికా ప్రకటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు › 11














పత్తి విత్తనాల కోసం ఆదిలాబాద్‌లో మంగళవారం ఉదయం నుంచీ లైన్లో నిలబడిన రైతులు. (ఇన్‌సెట్లో) విత్తనాల కొరత కారణంగా తోపులాట చోటుచేసుకోగా.. రైతుల్ని చెదరగొడుతున్న పోలీసులు

## అన్నదాతపై పోలీసు లాఠీ

**ఆదిలాబాద్‌లో రైతులపై ఖాకీల చిందులు.. పత్తివిత్తనాల కోసం ఓ సెంటర్ వద్ద ఉద్రిక్తత**

**క్యూలైన్లలో తొక్కిసలాట.. చెదరగొట్టిన పోలీసులు.. లాఠీచార్జి చేయలేదు: ఎస్పీ ఆలం**

**రాష్ట్రమంతటా విత్తనాల కోసం రైతన్నల వెతలు.. వృద్ధుల నుంచి పిల్లల దాకా బారులు**

**పత్తి, జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాల కోసం ఉదయం నుంచే పడిగాపులు** › 10